# ఉపాధికి కొత్త ఎనర్జీ!

**జీవజాతికి ప్రాణాధారమైన సూర్యుడు ఇప్పుడు ఉద్యోగాలకూ ప్రధాన మార్గమవుతున్నాడు. సౌరశక్తికి సంబంధించి వెలువడుతున్న అనేక ఆవిష్కరణల వల్ల విద్యుత్తు రంగంలో సోలార్ ఎనర్జీ తప్పనిసరి అవసరం అవుతోంది. భారత ప్రభుత్వం దీన్ని ఒక ప్రత్యేక విభాగంగా గుర్తించింది. ఎన్నో రకాల కోర్సులను, పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు, ఉపాధికీ బాటలు వేస్తోంది. ఆయా కోర్సులు చేసిన వారికి సౌరశక్తి ఉత్పత్తి, దాంతో పనిచేసే వివిధ పరికరాల తయారీ, వాటి నిర్వహణ వంటి ఎన్నో రకాల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.**




దశాబ్ద కాలంగా సోలార్ ఎనర్జీ రంగంలో పరిశ్రమలు వృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇవి దేశానికి కావాల్సిన విద్యుత్తు శక్తిని అందించడంతోపాటు విద్యావంతులకూ ఉపాధిని కల్పిస్తున్నాయి. మన ప్రభుత్వం 2022 నాటికి 100 గిగా వాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఎనర్జీ ప్లాంట్లను నెలకొల్పాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందుకు పరిశ్రమలు మూడు విధానాల ద్వారా విద్యుత్తు ఉత్పత్తికి తోడ్పడుతున్నాయి. మొదటిది రూఫ్ టాప్ సోలార్, రెండోది గ్రౌండ్ బేస్డ్ సోలార్ ఫొటో వోల్టాయిక్, మూడోది వాటర్ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్.


**రవి కటుకం**
ఇన్నోవేషన్ ఇవాంజలిస్ట్

సోలార్ ఎనర్జీకి కావాల్సిన పరికరాల రూపకల్పన, నిర్వహణల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, మెటీరియల్ సైన్స్ ఇంజినీర్లు ప్రముఖపాత్ర వహిస్తున్నారు. సోలార్ పానెల్‌ను తయారు చేయడం, దాని నిర్వహణ బాధ్యతలకు సంబంధించి రూఫ్‌టాప్ సోలార్ విభాగంలో ఒక మెగావాట్‌కి 25 ఉద్యోగాలు, నేలమీద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌కి ఒక మెగావాట్‌కు నాలుగు ఉద్యోగాల కల్పన జరుగుతోంది. ఈ విధంగా 2022 నాటికి 3 లక్షల ఉద్యోగాలను సృష్టించనున్నారని ఒక అంచనా.

## ఉద్యోగాలు

సౌరశక్తి రంగంలో ప్రధానంగా ఇన్‌స్టాలేషన్ ఇంజినీర్లు, మెయింటెనెన్స్ ఇంజినీర్లు, డేటా మానిటరింగ్ ఇంజినీర్లు, ఫొటో వోల్టాయిక్ మాన్యుఫాక్చరింగ్ ఇంజినీర్లు, సోలార్ రిసెర్చర్లు తదితర ఉద్యోగాలు లభిస్తాయి.

ఎనర్జీ సిస్టమ్‌లో ఉన్నత విద్యను అభ్యసించినవారు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ నిర్వహించే పరీక్షలు ఉత్తీర్ణులైతే ఎనర్జీ ఆడిటర్/ మేనేజర్ చేరవచ్చు. వివిధ పరిశ్రమలకు, సంస్థలకు ఎనర్జీ ఆడిట్ నిర్వహించవచ్చు. సౌరశక్తి రంగంలో ఉద్యోగాలు అందిస్తున్న ప్రధాన సంస్థల్లో కొన్ని...



✤ ఐసీఎఫ్ ఇంటర్నేషనల్ ✤ ఇండియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
✤ ట్రైడెంట్ లిమిటెడ్ ✤ సీమ్ ఇంటర్నేషనల్ ✤ బిగేటర్ ఎనర్జీ సొల్యూషన్స్ ✤ హనీవెల్
✤ ఆర్వీ ఎన్‌కాన్ (Aarvi encon)
✤ కొరేడ్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్

**ఎనర్జీ ఇంజినీరింగ్‌లో బీటెక్‌తో..**

✤ గ్లోబస్ పవర్ జనరేషన్ లిమిటెడ్ ✤ ఎపిక్ ఎనర్జీ
✤ హిందుస్థాన్ డొమెస్టిక్ ఆయిల్ అండ్ గ్యాస్
✤ గోల్డ్‌విన్ లిమిటెడ్ ✤ ఎన్‌సీఎంఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
✤ ఎస్‌ఈ పవర్ లిమిటెడ్ ✤ టీడీ పవర్ సిస్టమ్స్
✤ సీమెన్స్ ఎనర్జీ (Siemens energy) ✤ సుజ్లాన్ ఎనర్జీ (Suzlon energy)

## వివిధ కోర్సులు

సోలార్ ఎనర్జీపై ఆసక్తి ఉన్న విద్యార్థులు బీటెక్ స్థాయిలో ఎలక్ట్రికల్ లేదా మెకానికల్ ఇంజినీరింగ్ చదవొచ్చు. ఆ తర్వాత ఆసక్తిని బట్టి ఎంటెక్‌లో ఎనర్జీ సిస్టమ్స్‌ను ప్రత్యేక అంశంగా ఎంచుకోవచ్చు. ఈమధ్య కాలంలో కొన్ని యూనివర్సిటీలు బీటెక్ స్థాయిలోనే ఎనర్జీ సిస్టమ్స్ ఇంజినీరింగ్‌ను అందిస్తున్నాయి.

మన దేశంలో బీటెక్‌లో ఎనర్జీ ఇంజినీరింగ్ చదవడానికి కనీస అర్హత 10+2. ప్రవేశం జేఈఈ ఆధారంగా జరుగుతుంది. కొన్ని సంస్థలు వాటి ప్రత్యేక పరీక్ష ద్వారా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయి.

**ఎంటెక్ స్థాయిలో ఎనర్జీ సిస్టమ్స్‌ను అందిస్తున్న సంస్థలు**

✦ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ఖరగ్‌పూర్
✦ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ముంబయి
✦ విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ - బెళగవీ
✦ అమిటీ యూనివర్సిటీ - నోయిడా ✦ నోయిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ - నోయిడా ✦ అలయన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్స్ డిజైన్ - బెంగళూరు ✦ యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్ - డెహ్రాడూన్

మనదేశంలో దాదాపు అన్ని యూనివర్సిటీలు గేట్ స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంటెక్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నాయి.

**ఎంటెక్ స్థాయిలో ప్రత్యేకమైన వివిధ కోర్సులను అందిస్తున్న సంస్థలు**

ఎంటెక్/ ఎంఈ ఇన్ ఎనర్జీ ఇంజినీరింగ్/ ఎనర్జీ మేనేజ్‌మెంట్

✦ ఏవీసీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, తమిళనాడు ✦ అన్నా యూనివర్సిటీ - చెన్నై ✦ పీఎస్‌జీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ - కోయంబత్తూర్ ✦ వెల్‌టెక్ డాక్టర్ ఆర్ఆర్ అండ్ డాక్టర్ ఎస్ఆర్ టెక్నికల్ యూనివర్సిటీ, తమిళనాడు. ✦ డాక్టర్ కేఎన్ మోడీ యూనివర్సిటీ, రాజస్థాన్ ✦ డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, చెన్నై ✦ జైన్ యూనివర్సిటీ, బెంగళూరు.
✦ జేఎన్‌టీయూ, హైదరాబాద్ ✦ విజ్ఞాన్ యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ ✦ శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్
✦ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - ముంబయి
✦ యూనివర్సిటీ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్ - డెహ్రాడూన్ ✦ యూనివర్సిటీ ఆఫ్ పుణె. ✦ టీఈఆర్ఐ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, న్యూదిల్లీ ✦ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - దిల్లీ ✦ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - తిరుచిరాపల్లి ✦ పండిత్ దీన్ దయాళ్ పెట్రోలియం యూనివర్సిటీ - గాంధీనగర్ ✦ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - కాలికట్ ✦ గుజరాత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ, గుజరాత్.

వీటిలోని కొన్ని సంస్థలు ఎంటెక్‌తోపాటు బీటెక్, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను కూడా అందిస్తున్నాయి.

## భవిష్యత్తు!

రాబోయే రోజుల్లో సోలార్ ఎనర్జీని ఎలక్ట్రిక్ కార్లు, ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రిక్ బైక్‌లు తదితర ఎన్నో రంగాల్లో విస్తృతంగా వినియోగించనున్నారు. దీంతో సౌరశక్తి ఉపయోగం మరింత అభివృద్ధి చెంది ఎక్కువగా ఉద్యోగాల కల్పనకు దోహదం చేస్తుంది.

# నోటీస్ బోర్డు

## ప్రభుత్వ ఉద్యోగాలు

### నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ డిజైన్

విజయవాడ (ఆంధ్రప్రదేశ్), కురుక్షేత్ర (హరియాణ)లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నాయి.

**పోస్టులు:** సీనియర్ ఫ్యాకల్టీ, అసోసియేట్ సీనియర్ ఫ్యాకల్టీ, ఫ్యాకల్టీ, సీనియర్ టెక్నికల్ ఇన్‌స్ట్రక్టర్, సీనియర్ డిజైన్ ఇన్‌స్ట్రక్టర్, రిజిస్ట్రార్, డిప్యూటీ రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్. **అర్హత:** డిప్లొమా, డిగ్రీ, పీజీ, సీఏ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు చివరితేది:** 25.07.2018.

వెబ్‌సైట్: www.nid.edu

### రాయ్‌పుర్ ఎయిమ్స్‌లో సీనియర్ రెసిడెంట్లు

రాయ్‌పుర్(ఛత్తీస్‌గఢ్)లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)లో సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీ.

**ఖాళీలు:** 129. **విభాగాలు:** జనరల్ మెడిసిన్, బయోకెమిస్ట్రీ, కార్డియాలజీ, ఈఎన్‌టీ, మైక్రోబయాలజీ, పీడియాట్రిక్స్, రేడియో డయగ్నొసిస్ తదితరాలు. **అర్హత:** మెడికల్ పీజీ, డిప్లొమా ఉత్తీర్ణత. **వయసు:** 37 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ:** 14.07.2018 నుంచి 24.07.2018 వరకు.

వెబ్‌సైట్: www.aiimsraipur.edu.in

## వాక్ ఇన్ ఇంటర్వ్యూ

### టీచింగ్ అసోసియేట్లు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం తాత్కాలిక ప్రాతిపదికన టీచింగ్ అసోసియేట్/ పార్ట్ టైం టీచర్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 03.

**అర్హత:** ఇంగ్లిష్, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్‌లో పీజీ. నెట్ ఉత్తీర్ణత, పని అనుభవానికి ప్రాధాన్యం. **ఇంటర్వ్యూ తేది:** 24.07.2018. **వేదిక:** కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రుద్రూర్, నిజామాబాద్ జిల్లా.

వెబ్‌సైట్: www.pjtsau.ac.in/home.php

### నిట్ కర్ణాటకలో ఫ్యాకల్టీ

సూరత్కల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) కర్ణాటక కింది విభాగాల్లో తాత్కాలిక బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

**ఇంజినీరింగ్ విభాగాలు:** కెమికల్, కంప్యూటర్ సైన్స్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితరాలు.

**అర్హత:** ఎంఈ/ ఎంటెక్, పీహెచ్‌డీ. గేట్ ఉత్తీర్ణతకు ప్రాధాన్యం. **వయసు:** 60 ఏళ్లు మించకూడదు.

**ఇంటర్వ్యూ తేది:** 13.07.2018.

**వేదిక:** మెయిన్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, బీవోజీ రూం, ఎన్ఐటీకే - సూరత్కల్.

వెబ్‌సైట్: www.nitk.ac.in

## ప్రవేశాలు

### స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్

స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఆర్‌టీఆర్ఐ)లో గ్రామీణ యువతకు ఉచిత శిక్షణలో ప్రవేశాలు. **శిక్షణా కార్యక్రమం:** ఆటోమొబైల్, ఎలక్ట్రీషియన్, డీటీపీ, ప్రింట్ పబ్లిషింగ్ అసిస్టెంట్, అకౌంట్స్ అసిస్టెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్ తదితరాలు. **అర్హత:** ఏడు/ పదోతరగతి, ఇంటర్, బీకాం ఉత్తీర్ణత. గ్రామీణ అభ్యర్థులై ఉండాలి. **వయసు:** 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక తేది: 16.07.2018. **వేదిక:** ఎస్ఆర్‌టీఆర్ఐ, జలాల్‌పూర్, భూదాన్ పోచంపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. **వెబ్‌సైట్:** http://srtri.com/

## అప్రెంటిస్‌షిప్

### హెచ్ఏఎల్‌లో టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీలు

కోర్వా (యూపీ)లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు చెందిన ఏవియానిక్స్ డివిజన్‌లో టెక్నీషియన్ అప్రెంటిస్(డిప్లొమా-టెక్నీషియన్) ఖాళీలు.

**ఖాళీలు:** 61. **ఇంజినీరింగ్ విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ తదితరాలు. **అర్హత:** డిప్లొమా ఉత్తీర్ణత. **ఈమెయిల్ దరఖాస్తు చివరితేది:** 27.07.2018.

**ఈమెయిల్:** tti.korwa@hal-india.com

**వెబ్‌సైట్:** https://hal-india.co.in/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు




▮ ఎలక్ట్రికల్ బ్రాంచిలో డిప్లొమా పూర్తయింది. ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ ఇంజినీరింగ్ విద్యను దూరవిద్యలో పూర్తిచేసుకోవచ్చా?

▮ గేట్ స్కోర్‌తో ఎలాంటి ప్రయోజనాలు దక్కుతాయి?

▮ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు చదివినవారికి ఎలాంటి ఉద్యోగాలు ఉంటాయి?

ఈ ప్రశ్నలకు నిపుణుల సమాధానాలు తెలుసుకోవాలంటే www.eenadupratibha.net చూడవచ్చు.

మీకూ ఏమైనా సందేహాలు ఉంటే 'ఆస్క్ ది ఎక్స్‌పర్ట్' విభాగంలో పోస్ట్ చేయండి. జవాబులను ఆన్‌లైన్‌లో అందించడంతోపాటు మీ ఈ-మెయిల్‌కి కూడా పంపుతాం.

## ఫొటోగ్రఫీ చేయాలనివుంది..

▮ **బీటెక్ (ఈఈఈ) పూర్తిచేశాను. ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉంది. కోర్సును అందించే ప్రభుత్వ సంస్థల వివరాలను తెలియజేయండి.**

*- రాములు గంగాల*

వెయ్యి పదాల కంటే ఒక చిత్రం ఎక్కువ విషయాన్ని చేరవేస్తుంది. ఫొటోగ్రఫీ చేయాలనుకునేవారికి వైవిధ్యంగా చిత్రాన్ని చూడగలిగే నేర్పు, సృజనాత్మకత, వృత్తిపట్ల అంకిత భావం, దీక్ష వంటి లక్షణాలను అవసరం. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా- పుణె, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ ఆర్ట్- కోల్‌కతా, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్- దిల్లీ, జేఎన్ ఏఎఫ్ఏయూ- హైదరాబాద్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్- అహ్మదాబాద్ వారు ఫొటోగ్రఫీలో బ్యాచిలర్స్ ఇన్ ఫైన్‌ఆర్ట్స్ (ఫొటోగ్రఫీ)ను అందిస్తున్నారు. సొంత ప్రవేశపరీక్షల ద్వారా ప్రవేశాన్ని కల్పిస్తారు. ముందుగా ఫొటోగ్రఫీ మీ కెరియరా, ఆసక్తా, హాబీనా అనేది నిర్ణయించుకుని ముందుకు అడుగు వేయండి. ఈ రంగంలో శిక్షణ పొందితే ఫిల్మ్, మీడియా, మోడలింగ్ ఫొటోగ్రఫీ, టీవీ, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌గా మంచి అవకాశాలు లభిస్తాయి.



## జర్నలిజం కోర్సులో చేరాలంటే..?

▮ **ఇంటర్ పూర్తిచేసి, డీఈడీ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) రెండో సంవత్సరం చదువుతున్నాను. నాకు జర్నలిజం చదవాలనుంది. తరువాత ఏ కోర్సు ఎంచుకుంటే మేలు?**

*- యర్రంశెట్టి లిఖిత*



జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కోర్సును ఎంచుకోవచ్చు. మీరు ఎలాగూ టీచర్ ట్రైనింగ్ పొందుతున్నారు కాబట్టి, దూరవిద్యా విధానంలోనూ ఈ కోర్సును అభ్యసించవచ్చు. తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలు ఈ కోర్సు (జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్)లో డిప్లొమా, డిగ్రీలను దూరవిద్య ద్వారా అందిస్తున్నాయి. ఇగ్నో ద్వారా కూడా ఈ కోర్సును అభ్యసించవచ్చు. జర్నలిజంలోనే మీ కెరియర్‌ను సాగించాలంటే డీఈడీ పూర్తయ్యాక జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ కోర్సును ఇంజిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్, లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ ఉమెన్-దిల్లీ, ఎంఐసీఏ-అహ్మదాబాద్, సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో జర్నలిజం కోర్సును పూర్తిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది.

*- ప్రొ. బి. రాజశేఖర్,* కెరియర్ కౌన్సెలర్

**టెక్నాలజీల్లో వస్తున్న మార్పులు, పెరుగుతున్న పోటీని తట్టుకోవాలంటే కేవలం ఆప్టిట్యూడ్ టెస్టుల్లోనే కాదు, ప్రాబ్లమ్ సాల్వింగ్ మెలకువలపై పట్టున్న అభ్యర్థులు అవసరమని కంపెనీలు భావిస్తున్నాయి. అందుకే జాతీయ అంతర్జాతీయ కోడింగ్, ప్రోగ్రామింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచినవారికి ఎర్ర తివాచీతో ఆహ్వానం పలుకుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రోగ్రామింగ్ పోటీల్లో టీసీఎస్ నిర్వహించే 'కోడ్‌విట' అతి పెద్దది. దీని వివరాలూ, పోటీకి ఉపకరించే మెలకువలూ తెలుసుకుందామా?**

# ప్రోగ్రామింగ్ పోటీకి సై!

## టీసీఎస్ కోడ్‌విట- 2018

'ప్రోగ్రామింగ్ ఒక క్రీడ' అనే స్ఫూర్తితో 2012లో టీసీఎస్ కోడ్‌విట పోటీని మొదలుపెట్టింది. 2017లో దాదాపు రెండు లక్షల దేశ విదేశాల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. క్రమంగా ఇది ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థులు పాల్గొనే కోడింగ్ పోటీగా రూపుదిద్దుకుంది. దీని లక్ష్యాలు: ✦ ప్రతిభావంతులైన విద్యార్థులను టీసీఎస్ అవసరాల కోసం గుర్తించడం ✦ ప్రోగ్రామింగ్‌లోని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించడం. ✦ ప్రోగ్రామింగ్‌లో మెలకువలకు పదును పెట్టుకునే అవకాశం కల్పించడం. ✦ ప్రతిభావంతులకు టీసీఎస్‌లో ఉద్యోగావకాశం కల్పించి ప్రోత్సహించడం. ✦ తొలిదశలో పాల్గొన్నవారికి మలిదశకు అర్హత పొందలేకపోయినా ప్రశంసాపత్రాలు ఇవ్వడం.


**నీలమేఘశ్యామ్ దేశాయి**
ప్లేస్‌మెంట్ సెల్
ఏస్ ఇంజినీరింగ్ కాలేజ్

### కోడ్‌విట-2018 ముఖ్యమైన తేదీలు

✪ రిజిస్టర్ చేసుకోవడానికి ఆఖరు తేదీ జులై 17, 2018 (ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి). ఒక్కరే లేదా టీమ్‌గా పాల్గొనవచ్చు. టీమ్‌లో వేరు వేరు శాఖలకు చెందినవారైనా పరవాలేదు కానీ ఒకే కాలేజీ విద్యార్థులే ఉండాలి.

✪ ప్రి-క్వాలిఫైయర్ రౌండ్ మొదలు జులై 28, 2018; చివరి తేది ఆగస్టు 11, 2018 ✪ క్వాలిఫైయర్ రౌండ్ మొదలు డిసెంబర్ 4, 2018; చివరి తేదీ డిసెంబర్ 5, 2018

✪ గ్రాండ్ ఫైనల్ మొదలు, ఆఖరు- ఫిబ్రవరి 25, 2019

ఇంజినీరింగ్ చదువుతున్నవారూ, సైన్స్‌లో డిగ్రీ/ పీజీ చేస్తున్నవారూ అర్హులు. వెబ్‌సైట్‌లో పోటీకి రిజిస్టర్ చేసుకోవాలి.

http://campuscommune.tcs.com/enin/intro/contests/codevita-2018

మొదటి రౌండ్ నుంచి మంచి ప్రదర్శన కనబరిచిన టాప్ 300 మంది లేక పోటీలో పాల్గొన్నవారిలో 5% మంది (ఏ సంఖ్య పెద్దదైతే అంతమంది) రెండో రౌండ్‌కి అర్హత పొందుతారు. రెండో రౌండ్ నుంచి 15 టీమ్‌లు ఫైనల్‌కి చేరుకుంటాయి. తుది రౌండ్ మనదేశంలోని ఒక టీసీఎస్ శాఖలో జరుగుతుంది. అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేస్తారు.

### కొన్ని సూచనలు

✤ మొదటి రౌండ్ నుంచి ఐదు శాతం మందే ముందు రౌండ్‌కి వెళతారు. ఇక్కడ సమాధానాల్లో కచ్చితత్వం, సమయం రెండూ ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ రౌండ్‌లో హైస్కూల్ స్థాయిలో ప్రశ్నలు ఉంటాయి కాబట్టి ముందస్తు అభ్యాసం ముఖ్య పాత్ర పోషిస్తుంది.

✤ రెండో రౌండ్‌లో కోడింగ్ మీద ప్రశ్నలు ఉంటాయి. కోడింగ్‌లో తప్పులు దొర్లకుండా ఉండాలంటే క్రమమైన పద్ధతి అనుసరించాలి. దీనికి అల్గోరిదమ్ అభివృద్ధి అభ్యాసం చేసి ఉండాలి. ఎక్కడ ఏ నిర్మాణ క్రమాన్ని ప్రయోగించాలో బాగా తెలుసుకోవాలి.

✤ ఈ రౌండ్లన్నిటిలోనూ తీసుకునే సమయం చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది.

✤ అన్ని ప్రశ్నలూ చక్కగా చదివి, అర్థం చేసుకుని మీకున్న పరిధిలో సులభం నుంచి అతి కష్టం వరకు ఒక క్రమంలో ప్రశ్నలను గ్రేడ్ చేసుకోవాలి.



### అభ్యాసం ఎలా చెయ్యాలి?

'కాంపస్ కమ్యూన్' పోర్టల్‌లో 'ఓపన్ సీసామ్' అనేచోట అభ్యాసానికి వివిధ వనరులుంటాయి. వచ్చే అనుమానాల నివృత్తి కూడా పోర్టల్ ద్వారానే నివృత్తి చేసుకునే వీలుంది. అధ్యాపకుల/శిక్షకుల సహాయాన్నీ తీసుకోవచ్చు. ప్రాక్టీసుకు 'మాక్‌విట' అనే పేర మాక్ టెస్టులు కూడా ఉంటాయి. ఆపై మొదటి రౌండ్ పోటీ మొదలవుతుంది. ఈ రౌండ్‌లో న్యూమరికల్ ఎబిలిటీ, వర్బల్ ఎబిలిటీలో టెస్టు ఉంటుంది. ఈ రౌండ్ ఆన్‌లైన్‌లో ఉంటుంది. రెండో రౌండ్‌లో ప్రోగ్రామింగ్, కోడింగ్‌కి సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. పోటీదారులు తమకు ఇష్టమైన లాంగ్వేజిలో కోడింగ్ చెయ్యవచ్చు. డాటా స్ట్రక్చర్స్, అల్గొరిదమ్ అభివృద్ధిలో మంచి ప్రావీణ్యం ఉండాలి. అదనంగా అభ్యాసం చెయ్యాలనుకుంటే ఉపకరించే సైట్లు-

http://code.google.com/ cdejam/contest/3264486/dashboard

www.hackerearth.com/

http://code.google.com/codejam/past-contests

www.programminggeek.in/2016/07/TCS-CodeVita-Previous-years-questions.html#.WzUCANUzbIU



## లైబ్రరీ

**కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.**

### చరిత్ర



1) ఆధునిక ప్రపంచ చరిత్ర (క్రీ.శ.1453-1964); పేజీలు: 272, ధర: రూ. 235. 2) ఆంధ్రుల చరిత్ర మరియు సంస్కృతి; పేజీలు: 480, ధర రూ. 336
ప్రచురణ: స్పెక్ట్రమ్ తెలుగు పబ్లిషింగ్ హౌస్

### పోటీ పరీక్షలకు తెలుగు




తెలుగు సర్వస్వము; పేజీలు! 506, ధర: రూ. 345. ప్రచురణ: పెన్నేటి పబ్లికేషన్స్